01ATP11F_01ATP11F.qxd 11-07-2024 PM 11:05 Page 1



## జవాబుదారీతో కూడిన పారదర్శక పాలన అందించేందుకు కృషి

### -ఆర్థికశాఖ మంత్రిగా బాధ్యతల స్వీకరణ సందర్భంగా పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జూలై 11 ప్రభాతవార్త
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో జవాబుదారి తనంతో కూడిన పారదర్శక పాలనను రాష్ట్ర ప్రజలకు అందించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. గురువారం ఆయన రాష్ట్ర సచివాలయంలోని రెండవ బ్లాకులోగల తన ఛాంబర్‌లో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ అధికారులు మంత్రి పయ్యావుల కేశవ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

◀ సచివాలయంలోని రెండవ బ్లాక్‌లోని తన ఛాంబర్‌లో ఆర్థికశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న పయ్యావుల కేశవ్




# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 12 జూలై 2024 పేజీలు : 04


# పేదలకు ఇచ్చే ఇళ్లల్లో పార్టీలు చూడం

### - అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి



సైట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



నిర్మించిన ఇళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

అనంతపురం అర్బన్, జూలై 11 ప్రభాతవార్త
గత ప్రభుత్వంలో అసంపూర్తిగా మిగిలిన ఇళ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగర సమీపంలోని ఆలమూరు లే ఔట్‌లో అనంతపురం అర్బన్ లబ్ధిదారుల కోసం నిర్మిస్తున్న ఇళ్లను ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే మెంట హౌసింగ్, మున్సిపల్, విద్యాశాఖలతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఇప్పటి వరకు ఎన్ని ఇళ్ల ప్రారంభించారు. ఎన్ని పూర్తి చేశారు. లబ్ధిదారులకు ఎన్ని ఇచ్చారు. అక్కడ నాణ్యతా ప్రమాణాలు, మౌలిక వసతుల కల్పన ఇలాంటి అన్ని అంశాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మీడియాతో మాట్లాడుతూ.. గతంలో వైసీపీ నాయకులు చెప్పినట్లుగా పరిస్థితి ఇక్కడ లేదన్నారు. ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో నిర్మిస్తు న్నారని, ఇప్పటికే 7వేల ఇళ్ల నిర్మాణంచేపడితే.. 12 వందలు మాత్రమే పూర్తయ్యాయన్నారు. మిగిలిన వాటిని నిర్మాణాలు వేగవంతం చేయాలని ఆదేశించి నట్లు వివరించారు. ఇప్పటి వరకు నిర్మించిన వాటిలో నాణ్యతాలోపం స్పష్టంగా కనిపిస్తోందని, కనీసం ఇప్పటి నుంచి చేపట్టే నిర్మాణాలైనా సరిగా చేయాలని చెప్పినట్లు తెలిపారు. నగరంలో కూడా చాలా మంది ఇళ్లు కావాలని అడుగుతున్నారని, ఇక్కడ వెయ్యి వరకు ఉన్నాయని, వీటిని త్వరలోనే లబ్ధిదారులకు అందిస్తామన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు ఇస్తామని, ఇందులో టిడిపి, వైసీపీ అన్న తేడాలు ఉండవన్నారు. అలాగే హౌసింగ్ విభాగంలో జరిగిన అక్రమాలపై త్వరలోనే విచారణకు ఆదేశిస్తామని, బాధ్యులపై కచ్చితంగా చర్యలుంటాయన్నారు.

# సమిష్టి కృషితోనే జిల్లా అభివృద్ధి

### - గత 5 సంవత్సరాల్లో ప్రభుత్వ పాలన అస్తవ్యస్తం - మంత్రులు సత్యకుమార్‌యాదవ్, సవిత



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రులు సత్యకుమార్ యాదవ్, సవిత

శ్రీసత్యసాయిజిల్లా, జూలై 11, ప్రభాతవార్త ప్రతినిధి
ప్రజా ప్రతినిధులతో పాటు అన్నిశాఖల అధికారులు సమిష్టిగా కృషి చేస్తేనే జిల్లా అభివృద్ధి సాధ్యమౌతుందని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితలు సంయుక్తంగా పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తిలోని సాయి అరామం నందు ఫంక్షన్ హాలులో జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అధ్యక్షతన తొలి జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయగిరిజమ్మ, హిందూపురం ఎంపి బి.కె.పార్థసారథి, పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి, సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, జడ్పి సిఇఒ వైఖోమ్ నదియా, పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వభరత్, వివిధ శాఖ ల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, గత 5 సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో పాలన అస్తవ్యస్థమైందన్నారు. పాలనలోపాలు సరిదిద్దడంతో పాటు విజన్ ఉన్న నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశ్యమేరకు అభివృద్ధి పనులు చురుకుగా జరగాలన్నారు. ఈ ప్రభుత్వ ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని, సమిష్టిగా చిత్తశుద్ధితో పని చేసి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు రాబట్టేందుకు తన వంతు కృషి చేస్తానని, ఆసుపత్రుల్ని బలోపేతం చేసేందుకు ఏమేమి చర్యలు తీసుకోవాలో తెలుసుకుంటానన్నారు. ముఖ్యంగా విషజ్వరాలైన డెంగ్యూ, చికున్ గున్యా, వంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత మాట్లాడుతూ, రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందంటే అది ఒక్క తెలుగుదేశం ప్రభుత్వంలోనే అని, ప్రజల తమపై ఏ నమ్మకంతో ఓటు వేశారో దానిని నిలుపుకునేందుకు ప్రయత్నిస్తామన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకనే అభివృద్ధి పనులు కనిపిస్తున్నాయని, ఒక ప్రక్క పోలవరం, మరో ప్రక్క అమరావతి అభివృద్ధితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖల పరిధిలో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయన్నారు. గత ప్రభుత్వంలో బాధ్యత లేకపోవడం వల్లే రాష్ట్రానికి ఈ పరిస్థితి వచ్చిందని, ప్రస్తుతం ఇరిగేషన్, హార్టికల్చర్ హబ్‌లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఎమ్మెల్యేలు అంతా కలసి జిల్లాను అభివృద్ధి బాటలో తీసుకెళతామని, అందుకు అధికారులందరూ సమిష్టిగా సహకరించాలని కోరారు. హిందూపురం ఎంపి బి.కె.పార్థ సారథి మాట్లాడుతూ, అపరభగీరథడుతు నారా చంద్రబాబు నాయుడు గొల్లపల్లి రిజర్వాయర్ నుండి పెనుకొండ నియోజకవర్గంకు నీరు అందించేందుకు టెండర్లకు రావడం జరిగిందని, రూ.320 కోట్ల వరకు నిధులు పెనుకొండ నియోజకవర్గంకు మంజూరయ్యాయన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు ఇవ్వకపోవడం, కేంద్రం నిధులు మంజూరు చేసినా జల్‌జీవన్‌మిషన్ పనులు ప్రారంభం కాలేదన్నారు. పంచాయతీలను నిర్వీర్యం చేశారని, తమ ప్రభుత్వంలో ఎంపిలు తాము నిధులు తీసుకువస్తామని ఇందులో ఎలాంటి అనుమానం అక్కరలేదన్నారు. 2018-19లో ఇఎపి గ్రాంట్ క్రింద నిధులు మంజూరు చేయించామని, టెండర్లు పిలిచారని, గత ప్రభుత్వ ఏ నియోజకవర్గంలో ఎంత నిధులు వచ్చాయి? ఎంత ఖర్చు చేశారో తెలుపాలన్నారు. గత 5యేళ్ళలో ఈపనులు అస్సలు జరగలేదని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి తాము నిధులు విడుదల చేయించేందుకు కృషి చేస్తామని, ఇందు కోసం వెంటనే కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలన్నారు. 2016-17లో ఇళ్ళ నిర్మాణాలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పూర్తి చేయాలన్నారు. మడకశిర నియోజకవర్గం అన్ని రంగాలో ల అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు చేపట్టాలని, రొద్దం, కొత్తచెరువు, రత్నగిరి, బైరామాపురం, రోళ్ళ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు అభివృద్ధి చేయాలని కోరారు. మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ, తమ ప్రాంతం ఎంతో వెనుకబడిందని, చాలా చోట్ల సిబ్బంది తక్కువగా ఉన్నారనిఅన్ని శాఖలలో ఉద్యోగులనుత్వరగా భర్తీ చేయాలని

మిగతా 3లో...

# అటకెక్కిన ఆదర్శం..రచ్చకెక్కిన నిర్లక్ష్యం..!

### - రౌడీల్లా తన్నుకుంటున్న అధ్యాపకులు - కట్టుతప్పిన క్రమశిక్షణ..కరవైన నియంత్రణ - 98% నుంచి 72% పడిపోయిన ఆదరణ



ఆదరణ తగ్గుతున్న ఆదర్శ పాఠశాల

యాడికి(తాడిపత్రి), జూలై 11, ప్రభాతవార్త
అందరికీ చదువు మనందరి బాధ్యత అనే నినాదంతో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి ఆంగ్లమాధ్యమ విద్యను అందించాలనే లక్ష్యంతో నెలకొల్పిన యాడికి ఆదర్శ పాఠశాల అభాసుపాలవుతోంది. 2013-14 ప్రారంభ స ంవత్సరంలో ఆదర్శ పాఠశాలలో ప్రవేశం కోసం ఇటు విద్యార్థులు, అటు తల్లిదండ్రులు అర్రులు చాసేవారు. అప్పట్లో 98% విద్యార్థుల ఆదరణతో ఆదర్శంగా నిలిచిన ఈ పాఠశాల ప్రస్తుతం 72% పడిపోయి ఆదర్శాన్ని అటకెక్కించింది. తమకు ఆదర్శంగా నిలవాల్సి న అధ్యాపకుల్లో కొందరు రౌడీల్లా తమ ఎదుటే తన్నుకుంటుంటే తాము వారి నుంచి దేన్ని ఆదర్శంగా తీసుకోవాలో తెలియని అయోమయంలో పడిపోయామని విద్యార్థులు అసహనం వ్యక్తం చేస్తుండటం గమనార్హ ం. తాడిపత్రి నియోజకవర్గంలోని యాడికి ఆదర్శ పాఠశాలలో అటకెక్కిన ఆదర్శంపై ప్రత్యేక కథనం.

#### ఆరంభం అమోఘం..!

యాడికి మండలంలో రాయలచెరువు-తాడిపత్రి మధ్యన జాతీయ రహదారి పక్కన 2013-14 స ంవత్సరంలో ఆదర్శ పాఠశాలను ఏర్పాటు చేశారు. పూర్తి స్థాయి వసతులు సమకూరని పరిస్థితుల్లోనూ, అటు అధ్యాపకులకు, ఇటు విద్యార్థులకు వాహన సౌకర్యం లేకపోయినప్పటికీ అప్పట్లో బాబా పక్రుద్దీన్ అనే ప్రిన్సిపాల్ చొరవతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి ఈ పాఠశాలకు విశేష ఆదరణ లభించింది. మెరుగైన విద్యాబోధన, క్రమశిక్షణ, మెరుగైన ఫలితాలతో ఓ వైభవాన్ని సంతరించుకుంది. ఆయన బదిలీపై వెళ్లడంతో క్రమంగా క్రమశిక్షణ కట్టుతప్పిందని విద్యార్థుల తల్లిదండ్రులే బహిరంగంగా అంటున్నారంటే అంకితభావం కలిగిన అధ్యాపకులకు ఆదరణ ఎల్లప్పుడూ ఉంటుందనేది కాదనలేని వాస్తవం. అధ్యాపకులను సమన్వయం చేసుకుంటూ సమిష్టి కృషితో యాడికి ఆదర్శ పాఠశాలకు మండల వ్యాప్త ఆదరణను పతాక స్థాయికి తీసుకెళ్లారు.

#### మసకబారుతున్న ఆదర్శం..!

ప్రస్తుతం 6,7,8 తరగతుల విద్యార్థులకు సైన్సు,సోషియల్ సబ్జక్టులను బోధించే టీజీటీ అధ్యాపకులే లేరు. కానీ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా లేకపోవడంతో తరగతులు ప్రారంభమై నెల దాటినా ఆయా సబ్జక్టుల్లో విద్యార్థులకు నిరాశే ఎదురవుతోంది. ఏ సెక్షన్‌కు ఆ సెక్షన్ కాకుండా రెండు సెక్షన్‌లను కలుపుకొని పాఠాలు బోధించడం కూడా తమకు ఇబ్బందిగా మారిందని విద్యార్థులు వాపోతున్నారు. కమ్యూనికేషన్ స్కిల్ తరగతులు, స్టెమ్ ల్యాబ్ తరగతుల నిర్వహణకు ఎవరు బాధ్యులో విద్యార్థులకు అర్థం కాక ఆ తరగతుల గురించే మర్చిపోయారు. బోధనేతర సిబ్బంది కూడా అధ్యాపకుల మాదిరి పాఠశాల సమయానికి వచ్చి పాఠశాల సమయానికి వెళితే పాఠశాల శుభ్రత, పరిసరాల పరిశుభ్రత ఎవరు పట్టించుకుంటారనే ప్రశ్నలు అధ్యాపకుల్లో తలెత్తుతున్నాయి. ఓ అధ్యాపకుడు ప్రతిభ గల విద్యార్థినితో ఇతర విద్యార్థులకు పాఠాలు బోధింపచేస్తూ తాను మాత్రం చరవాణిలో పాటలు వింటుంటాడని విద్యార్థులు చర్చించుకోవడం విశేషం. పాఠశాల సమీపంలోని మరుగుదొడ్లను ముళ్లకంపలు చుట్టేస్తున్నా నిర్వహణ నిధులు పుష్కలంగా ఉన్నా పట్టించుకునే నాథుడేలేరనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఇద్దరు అధ్యాపకులు విద్యార్థులు, ప్రిన్సిపాల్ ఎదుటే బాహాబాహికి దిగడం మండల వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆదర్శ పాఠశాలకు తల లాంటి ప్రిన్సిపాల్ మెతకవైఖరే కట్టు తప్పుతున్న క్రమశిక్షణకు కారణమనే వాదనలు వినిపిస్తున్నాయి. విద్యాశాఖ ఉన్నతాధికారులు ఇప్పటికైనా దృష్టి సారించి ఈ పాఠశాల పరిస్థితిని చక్కదిద్దాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.



తరగతిలో పాఠాలు బోధిస్తున్న విద్యార్థిని

# నేను మోసం చేయలేదు

### - పార్టీనే నాకు మోసం చేసింది - పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశా
### - ఎలాంటి వివరణ తీసుకోకుండా సస్పెండ్ చేయడం దుర్మార్గం
### - నియోజకవర్గ అభివృద్ధి అధికార పక్షంతో కలిసి పని చేస్తా..
### - మీడియా సమావేశంలో కంట తడిపెట్టిన మాజీ ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి, జూలై 11 ప్రభాతవార్త
పార్టీకి నేనెప్పుడు మోసం చేయలేదని, పార్టీనే నాకు మోసం చేసిందని, కదిరి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా పని చేశారంటూ రెండు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే సిద్దారెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయడంపై ఆయన స్పందించి గురువారం తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 10 సంవత్సరాలుగా వైఎస్ఆర్‌సిపిని తన భుజ స్కందాలపై మోస్తూ నియోజకవర్గంలో కుక్కలు చించిన విస్తరిలాగా ఉన్న పార్టీని ఏకతాటిపైకి తీసుకొచ్చి పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశాన్నారు. 2014లో జరిగిన ఎన్నికల్లో రెండు స్థానాలు మాత్రం వైఎస్ఆర్‌సిపి అనంతపురంలో గెలిచిందని, అందులో కదిరి నియోజకవర్గం అభ్యర్థిని మంచి మెజార్టీతో విజయఢంకా మో గించామన్నారు. విజయదుందుబి మోగించిన అభ్యర్థి రెండు సంవత్సరాల కాలంలోనే పార్టీని ఫిరాయించి వెళ్లారన్నారు. అలాంటి సమయంలో తన శక్తికి మంచి పని చేశానన్నారు. పాదయాత్ర అంటే ఏమిటో రాష్ట్రానికి తాను సమన్వయ కర్తగా ఉన్నప్పుడు పరిచయం చేశానన్నారు. అప్పటి నుంచి ఎలాంటి పదవి ఆశించకుండా పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తుంటే 2019లో శాసనసభ్యులకు అవకాశం ఇచ్చిన సమయంలో అఖండ మెజార్టీతో అధికారం చేపట్టామన్నారు. అధికారం చేపట్టినప్పటి నుంచి రోజుకు 24 గంటలు ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ఒకవైపు పార్టీని బలోపేతం చేస్తూనే కదిరి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశానన్నారు. అధికారం చేపట్టినప్పటి నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా 130కిపైగా రహదారులు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత తనదే అన్నారు. హంద్రీనీవా నీటితో నియోజకవర్గంలోని అన్ని చెరువులు నింపాలన్న లక్ష్యంతో కాంట్రాక్టర్లు, అధికారుల వెంట పడి టన్నెల్ పనులను పూర్తి చేయించగలిగామన్నారు. కేవలం రూ.8కోట్ల రూపాయలు మంజూరు చేయకపోవడంతో పనులు నిలిచిపోయాయని, కాంట్రాక్టర్ వెళ్లిపోవడంతో తన సొంత నిధులతో ఖర్చు పెట్టి తలుపుల, ఎన్‌పి కుంట మండలాలకు నీటిని అందించామన్నారు. 2024 ఎన్నికలకు రెండు సంవత్సరాల ముందే అభ్యర్థిని మారుస్తామని అధిష్టానం నిర్ణయించినప్పటికీ పల్లెత్తిమాట అనకుండా మనస్ఫూర్తిగా పని చేశానన్నారు. గడపగడప కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో లక్షకుపైగా కుటుంబాలను సందర్శించి రాష్ట్రంలో 20 మంది శాసనసభ్యుల్లో ఒకరిగా నిలిచానన్నారు. ఎన్నికల ఆరు మాసాల మునుపు నుంచే ప్రోటోకాల్‌ను అతిక్రమించి అధికారులకు తాను ఫోన్ చేసినా తన ఫోన్లను ఎత్త వద్దని చెప్పి తనను ఎంతో అవమాన పరిచారన్నారు. పక్క రాష్ట్రంలోని వ్యక్తిని తీసుకొచ్చి అభ్యర్థిగా నిలబెట్టడమే కాకుండా ఫ్లెక్సీలపై నా ఫోటో వేస్తే 10వేల ఓట్లు మైనస్ అవుతాయని చెప్పి తనను ఎన్నో బాధతలకు గురి చేసి అవమాన పరిచారన్నారు. ఎప్పటికీ తాను నోరు మెదపకుండా పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశానన్నారు. ముఖ్యమంత్రి హోదాలో జగన్ కదిరి పట్టణంలో పర్యటించిన 30 మీటర్ల దూరంలో ఉన్నా తనను కనీసం పిలిపించి మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. తాను చేసిన అభివృద్ధి వల్లే 2024లో పోటీ చేసిన అభ్యర్థి ఓట్లు అడగడానికి గ్రామాల్లోకి వెళ్లగలిగారు తప్పా తాము అభివృద్ధి చేయకపోయి ఉంటే ఆ ప్రాంత ప్రజలు తిరగబడి తిప్పి కొట్టే వారన్నారు. తనకు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా పార్టీ నుంచి సస్పెండ్ చేయడంపై ఆయన తీవ్రంగా ఖండించారు. ఏది ఏమైనప్పటికీ పార్టీ అండతో నియోజకవర్గ ప్రజలు తనను శాసనసభ్యునిగా ఎన్నుకున్నారని, అందుకు మాజీ ముఖ్యమంత్రి, తమకు అండగా నిలిచిన కార్యకర్తలు, నాయకులకు తన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి అధికార పక్షంతో కలిసి పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో పార్టీ మారే ఆలోచనను తన శ్రేయోబిలాషులతో చర్చించి త్వరలోనే ప్రకటిస్తానన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి

# నాణ్యమైన విద్య..మనందరి నినాదం కావాలి

### - "నేను బడికి పోతా" కార్యక్రమం కింద వచ్చే వారంలోపు 100 శాతం నమోదు ప్రక్రియ పూర్తి చేయాలి
### - ఎంఇఒలకు జిల్లా కలెక్టర్ ఉద్బోధ - మధ్యాహ్న భోజన పథకం అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, జూలై 11 ప్రభాతవార్త
నాణ్యమైన విద్య మనందరి నినాదం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఎంఇఒలకు ఉద్బోధించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో గురువారం విద్యాశాఖ పరిధిలోని నేను బడికి పోతా అకడమిక్ మానిటరింగ్ వింగ్, సివిల్, ఇంజనీరింగ్ పనులు, మధ్యాహ్న భోజనం, నాడు-నేడు, అదనపు తరగతి గదులు, తదితర అంశాలపై ఎంఇఒలు, విద్యాశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమగ్రంగా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాశాఖ పరిధిలోని అన్ని మండలాల్లోనూ ఎంఇఒలు ఒకేస్థాయి పనితీరు కనబరచాలని, వారి పనితీరు మరింత మెరుగుపడాలని ఆదేశించారు. కెజిబివిలో 10వ తరగతి ఉత్తీర్ణతశాతం తక్కువగా వుందని ఇంటర్ మొదటి సంవత్సరం ఉత్తీర్ణత శాతం తక్కువ వుందని ప్రతి ఏడాది తగ్గుతోందని ప్రత్యేక దృష్టి సారించి ఉత్తీర్ణత శాతం మరింత పెంచాలని ఆదేశించారు. నేడు బడికి పోతా కార్యక్రమంలో భాగంగా బడి ఈడు పిల్లలు బడిలో వుండాలే కానీ పనిలో వుండకుండా చూడాల్సి న బాధ్యత తీసుకోవాలన్నారు. పామిడి మండలంలో 87 హ్యాబిటేషన్లలో, ఉరవకొండ మండలంలో 84 హ్యాబిటేషన్లలో ఈ కార్యక్రమం కింద చేపట్టగా శెట్టూరు మండలంలో కేవలం ఒక హ్యాబిటేషన్‌లో ఈ కార్యక్రమం చేపట్టారని అలా ఎక్కువ తక్కువ కాకుండా అన్ని మండలాల్లోను పూర్తిగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం కింద మొత్తం 3,356 మందిని గుర్తించగా ఉరవకొండలోనే 1617 మందిని గుర్తించారని మిగిలిన చోట్ల ఎందుకు గుర్తించలేదని ప్రశ్నించారు. సిడబ్ల్యుఎస్ కింద బుక్కరాయసముద్రంలో మాత్రమే ముగ్గురిని గుర్తించారని, మిగిలిన చోట్ల గుర్తించలేదని చిన్నారుల ఎన్రోల్మెంట్ ప్రక్రియను కూడా ఎలాంటి పెండింగ్ లేకుండా వచ్చేవారంలోపు వంద శాతం పూర్తి చేయాలని ఎంఇఒలను ఆదేశించారు. కొన్ని మండలాలే ఈ కార్యక్రమాన్ని పూర్తి చేశాయని మిగిలిన మండలాలు ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలన్నారు. ఇక నుండి ప్రతి రోజు రిపోర్టును పంపాలని అధికారులను ఆదేశించారు. అకడమిక్ మానిటరింగ్ వింగ్ కింద జ్ఞానజ్యోతి కార్యక్రమంలో భాగంగా ఎస్‌జిటిలు, అంగన్‌వాడి టీచర్లకు పూర్తిస్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, షెడ్యూల్ వచ్చిన తరువాత ట్రైనింగ్ చేపట్టాలన్నారు. ఆగస్టు 1వతేదీ నాటికి శిక్షణ కేంద్రంలో పనులు మొదలు కావాలన్నారు. సోషియల్ మీడియా ప్రచారం చేయడం వంటి కార్యక్రమాలను ప్రతి ఒక్క గ్రామాలు, మండలాల వారిగా చేపట్టాలన్నారు. జిల్లాలో విద్యార్థులకు కిట్ల పంపిణీకి సంబంధించి నోట్ పుస్తకాల పంపిణీ పూర్తి కాగా మిగిలిన యూనిఫామ్స్, బ్యాగులు, బెల్ట్, డిక్షనరీలు, బూట్లు, టెక్స్టు బుక్‌లు త్వరగా అందేలా చూడాలన్నారు. పిఎంశ్రీ స్కూళ్లకు సంబంధించిన పనులు ఏ స్థితుల్లో వున్నవి పనులు ఆగిపోయిన దీనికి సంబంధించిన పూర్తి నివేదిక అందచేయాలని ఆదేశించారు. నాడు -నేడు పాఠశాల పనులకు సంబంధించి బిల్లులు పెండింగ్‌లో వున్నాయని తెలపగా ఎన్ని బిల్లులు వున్నాయో పెండింగ్ బిల్లుల జాబితాను తయారు చేసి ఇవ్వాలన్నారు. జిల్లాలో 1694 పాఠశాలల్లో 1,87,954 మంది చిన్నారులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయడం జరుగుతోందని దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఏ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకానికి వంట మనుషులు లేరు అనేది వుండడానికి వీలులేదని ఎక్కడైనా సమస్య వచ్చిన 24 గంటల్లోపు పరిష్కరించాలని డిఇఒను ఆదేశించారు. పాఠశాల వేళల్లో పిల్లలు బయటకు వెళ్లకుండా చూడాలని నిబంధనలు అతిక్రమించరాదన్నారు. ప్రతి నెలా 15వతేదీలోపు బిల్లులు సబ్మిట్ చేయాలని, బిల్లుల సబ్మిట్ ఆలస్యం అయితే చర్యలు తీసుకోవడానికి వెనుకాడమన్నారు. చిన్నారు లకు అందించే చిక్కీల గడువు తేదీని ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ప్రతి నెలా డిఇఒ సమగ్ర శిక్ష, బిసి సంక్షేమం, ట్రైబల్ వెల్ఫేర్, బిసి రెసిడెన్షియల్, తదితర అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్యాశాఖలో క్యాడర్ వారిగా అధికారుల స్థాయి నుండి వాచ్మెన్ వరకు ఖాళీల వివరాలు మొత్తం ఎక్స్ఎల్ సీట్లో అందించాలన్నారు. ఖాళీల వివరాలకు సంబంధించి ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ నుండి లెటర్ పంపించాలన్నారు. మండల స్థాయిలో ఎంఇఒలతో వాట్సాఫ్ గ్రూపు ఏర్పాటు చేయాలని, కెజిబివి ప్రిన్సిపాల్ వాట్సాప్ గ్రూప్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఇఒ వరలక్ష్మి, విద్యాశాఖ ఏడిలు కృష్ణయ్య, నాగరాజు, ఎంఇఒ చంద్రశేఖర్‌రెడ్డి, సిఎంఒ గోపాల్, జిసిడిఒ వాణిదేవి, కార్యాలయం సూపరింటెండెంట్లు, సిబ్బంది, ఎంఇఒ 1, ఎంఇఒ 2లు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కాంప్లెక్స్‌లో 32 షాపులు సీజ్

అనంతపురం కలెక్టరేట్, జూలై 11 ప్రభాతవార్త
నగరంలోని మున్సిపల్ కాంప్లెక్స్ పరిధిలో వున్న 32 షాపులను నగరపాలక సంస్థ కమీషనర్ ఆదేశాల మేరకు గురువారం సిబ్బంది వెళ్లి సీజ్ చేసినట్లు నగర పాలక సంస్థ అధికారులు హరిబాబు, సతీష్‌కుమార్‌లు తెలిపారు. 7 రోజుల లోపు పూర్తి బకాయిలు చెల్లించాలని నోటీసులు ఇచ్చామన్నారు. గతంలో పలుమార్లు నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడంతో గురువారం షాపులు సీజ్ చేశామన్నారు. తదుపరి కోర్టు ద్వారా పూర్తి బకాయిలు వసూలు కావడానికి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. కావునా ఆయా షాపుల యజమానులు తక్షణమే నగరపాలక సంస్థలో బకాయిలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ డి.మురళీమోహన్, సిబ్బంది పాల్గొన్నారు.



షాపులు సీజ్ చేస్తున్న దృశ్యం

# అనుమతులు లేని లే ఔట్లపై కొరడా జులిపిన అధికారులు..!

**- పుట్టగొడుగుల్లా వెలసిన లే ఔట్లలో జేసిబితో రాళ్లను తొలగింపు**



అక్రమ లే ఔట్లలో జెసిబితో రాళ్లు తొలగిస్తున్న దృశ్యం

**మడకశిర టౌన్, జులై 11 ప్రభాతవార్త**

శరవేగంగా మడకశిర పట్టణం అభివృద్ధివైపు అడుగులు వేస్తుండడం ఓ ఎత్తు అయితే.. ఇందుకు అనుగుణంగా మరో పక్క జాతీయ రహదారి మడకశిర పట్టణం మీదుగా వెళ్తుండడంతో రియల్ ఎస్టేట్ దారులు తమకు అనుకూలంగా మలుచుకొని సులువుగా ధనార్జన కోసం ఎలాంటి అనుమతులు లేకుండా లే ఔట్లను గత కొద్ది సంవత్సరాలుగా అక్రమ లే ఔట్లు వేసుకుంటూ వస్తున్నారు. కాలక్రమమైన ఈ లే ఔట్లు పుట్టగొడుగుల్లా వెలిసి జనుల అవసరాలను ఆసరాగా చేసుకుని అందిన కాడికి దోచేందుకు సంసిద్ధులవుతున్నారు. దీనికి తోడు లే అవుట్ నిర్వహణదారులు ఎలాంటి నిబంధనలకు అనుగుణంగా వేయకపోవడం మరోపక్క వ్యవసాయ భూములు జనవాసాలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణాలకు బదిలీ కాకపోవడం అవసరమైన అవసరాలకు అనుగుణంగా మార్పు చేయకపోవడం ఈ చిక్కు ముడులను బయటికి పొక్కనీయకుండా రంగు రాతిరాళ్లను సరిహద్దులు ఏర్పాటు చేసి చీకటి వ్యాపారాలకు తెర లేపుతున్నారు. ఈ లే ఔట్లలో కొనుగోలు చేసిన జనులు నిర్మాణం విషయంలో ప్రభుత్వ నిబంధనలు అడ్డంకిగా మారుతుండడంతో కొనుగోలు చేసిన జనులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికే అనుమతులు లేకుండా వెలసిన లే ఔట్లలో కొనుగోలు చేసిన పలువురు ఈ చిక్కుముడి నుండి కాపాడాలంటూ పలువురు ప్రజా ప్రతినిధుల చుట్టూ అధికార ఘనం చుట్టూ తిరుగుతున్న వైనం తిరుగుతున్న వైనం నిత్యకృత ్యంగా మారింది. ఈతతంగమంతా 2019 నుంచి జరుగుతూ వస్తున్నా పట్టించుకోని నాథుడే కరువవుతున్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఎమ్మెల్యే ఎంఎస్.రాజు గెలుపొందిన అనంతరం తనదైన శైలిలో ప్రక్షాళనకు నడుం బిగించి అక్రమ లే ఔట్లపై అధికారుల తీరును ఎండ గట్టే యత్నం చేశారు. ఈ నేపథ్యంలోనే గురువారం నగర పంచాయితీ అధికార ఘనం ఆగమేఘాలపై పట్టణ పరిసరాల్లో ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ఎలాంటి నిబంధనలను అనుసారంగా అనుమతులు లేని పది అక్రమ లే ఔట్లను గుర్తించి జెసిబి సహాయంతో తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. ఇప్పటికైనా నగర పంచాయితీ అనుమతితో నియమ నిబంధనలను అనుసరంగా లే ఔట్లను వేసుకోవాలని, వేసుకున్న స్థలాల్లోనే కొనుగోలుదారులు సైట్లను కొనుగోలు చేసుకోవాలని అధికారులు ముందుండి పేర్కొంటుండడం విశేషం.

## తుమకూరు రైల్వే లైన్‌ను త్వరగా పూర్తి చేయాలి

**రైల్వే కేంద్ర మంత్రిని కోరనున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**



**మడకశిర టౌన్, జులై 11 ప్రభాతవార్త**

మడకశిర మీదుగా రాయదుర్గం నుంచి కర్ణాటక రాష్ట్రానికి చెందిన తుమకూరు జిల్లా కేంద్రం వరకు జరుగుతున్న రైల్వే నిర్మాణం పనులను పరిశీలించడానికి కేంద్ర రైల్వే శాఖ మంత్రి వి.సోమన్న శనివారం మడకశిర బాలాజీ నగర్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి స్వగృహానికి రానున్నారు. ఈ నేపథ్యంలోని ఈ ప్రాంతంలో రైల్వే పనులు మందకొడిగా సాగుతున్న తరుణంలో పనులను పరిశీలించడానికి కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ మాత్యులు రానున్న నేపథ్యంలో త్వరితగతిన నిర్మాణపు పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఆయనతో కలిసి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు గురువారం చరవాణి ద్వారా ప్రభాతవార్తతో వారు తెలిపారు. దీంతోపాటు నియోజకవర్గంలో ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన తరగతుల్లో ఉంటున్న వక్కలిగ, సాదరి, లింగాయత్ సామాజిక వర్గాలు కేవలం ఆంధ్ర రాష్ట్రంలో మాటుకు వెనుకబడిన తరగతుల జాబితాలు ఉంటూ, విద్య ఉద్యోగ పరంగా అరకు ఫలితాలు పొందుతున్నారని వారు పేర్కొన్నారు. వీరి ఉజ్వల భవిష్యత్తును కాంక్షించు దేశ వ్యాప్తంగా ఈ సామాజిక వర్గాల కులాలను ఓబిసి జాబితాలోకి చేర్పించాలని ప్రధాన డిమాండ్లు కేంద్ర మంత్రి వి.సోమన్న ముందు ఉంచుతున్నామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదే విధంగా రాష్ట్ర పురోగతిని రాజకీయ కుట్రలతో నిలిచిపోయిన పోలవరం ద్యాంను పూర్తి చేసి రాష్ట్ర ప్రజలకు సాగు తాగునీరు అందేలా చూడాలన్న అంశం సైతం కోరుతున్నామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ



ర్యాలీ చేస్తున్న దృశ్యం

**లేపాక్షి, జులై 11 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా గురువారం ప్రాథమిక ఆరోగ్యంలో డాక్టర్ వెంకటచిరంజీవి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నంది విగ్రహం నుండి స్థానిక బస్టాండ్ వరకు నిర్వహించారు. స్థానిక బస్టాండ్ భవనంలో ఆయన మాట్లాడుతూ కుటుంబ సంతోషం, శ్రేయస్సు కోసం కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించాలన్నారు. అంతేకాకుండా అధిక జనాభా దేశ ప్రగతికి అవరోధమని, మేమిద్దరం మాకు ఒకరు. అమ్మాయి వివాహ వయసు 18 సంవత్సరాలు, అబ్బాయి వివాహ వయసు 21 సంవత్సరాలు, దేశాభివృద్ధికి కుటుంబ నియంత్రణ పాటిద్దాం ఇద్దరు వద్దు ఒక్కరే ముద్దు జనాభా పెరుగుదల దేశ ప్రగతికి అవరోధం, చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అనే నినాదాలతో ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ సుబ్రమణ్యం, పిహెచ్ఎన్ భాగ్యలక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్ రమాదేవి, ఆశ, సిహెచ్‌సి వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు టార్పల్స్, డ్రమ్ములు పంపిణీ



డ్రమ్ములు, టార్పల్స్ పంపిణీ చేస్తున్న దృశ్యం

**అమరాపురం, జులై 11 ప్రభాతవార్త**

మండలంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్‌సి రైతులకు ఏపిసిఎన్ఎఫ్ సంస్థ ద్వారా డ్రమ్ములు, టార్పల్స్‌ను మడకశిర డివిజన్ డిపిఎం లక్ష్మనాయక్, డివిజన్ ఎంటిపి రమేష్ ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశారు. మండలంలోని దేవగానపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్‌సి రైతులకు వీటిని పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండల కన్వీనర్ గణేష్, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, వ్యవసాయ అధికారి మంజునాథ్, యూనిట్ ఇన్‌చార్జ్ రంగనాథ్, ఐసిఆర్‌పిలు గీతమ్మ, లక్ష్మినరసప్ప, మీనాక్షి, మేఘశ్రీ, చైత్ర, సునీత, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## 11 మంది జూదరులు అరెస్టు

**అగళి, జులై 11 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ముత్తేపల్లి సమీపంలో పేకాట జూదం ఆడుతున్న 11 మందిని సిఐలు మనోహర్, రాజ్‌కుమార్, ఎస్ఐ వీరేష్, సిబ్బందిపట్టుకుని వారి నుంచి 6270 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పేకాట దారులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## బాలికల గురుకుల పాఠశాలకు గ్యాస్ సిలిండర్లు బంద్

**- 640 మంది విద్యార్థులకు కట్టెలపొయ్యి ద్వారా వంటలు**



కట్టెలపొయ్యిపై వంటలు చేస్తున్న దృశ్యం

**అమరాపురం, జులై 11 ప్రభాతవార్త**

మండల పరిధిలోని డాక్టర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలకు 2024 సంవత్సరం పాఠశాల ప్రారంభమైనప్పటి నుండి గ్యాస్ ఏజెన్సీ వారు గ్యాస్ సిలిండర్లను సరఫరా చేయకపోవడంతో దాదాపు 640 మంది విద్యార్థులకు ప్రతి నిత్యం కట్టెలపొయ్యిపై వంటలు చేస్తున్నటువంటి పరిస్థితి నెలకొంది. ఈ విద్యాసంవత్సరం జూన్ 13వతేదీ నుండి ప్రారంభమైనప్పటి నుండి నేటి వరకు కట్టెలపొయ్యి ద్వారానే వంట మనుషులు వంటలు వండుతుండడంతో కట్టెల కోసం నానా ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. దాదాపు నెల రోజులుగా ప్రతినిత్యం 640 మంది విద్యార్థులకు మూడు పూట్ల కట్టెలపొయ్యి ద్వారా వంటలు చేయడానికి నానా ఇబ్బందులు పడాల్సి వుంది. దీనిపై సంబంధిత ఉన్నతాధికారులకు గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ విన్నవించినా కూడా ఫలితం లేకపోయింది. 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదివే బాలికలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా సంబంధిత గ్యాస్ ఏజెన్సీకి గత ఏడాది డిసెంబర్ నుండి ఏప్రిల్ వరకు దాదాపు 4 లక్షల రూపాయల బకాయి బిల్లులు పెండింగ్ వుండడం వల్ల ఏజెన్సీ నిర్వాహకులు గ్యాస్ సిలిండర్లను పంపిణీకి ససేమిరా అన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లిస్తే సిలిండర్లు సరఫరా చేస్తామని వారు పేర్కొన్నట్లు సమాచారం. అదే కాకుండా గురుకుల పాఠశాలకు గత ఏడాది నుండి గ్యాస్ సిలిండర్లతో పాటు నిత్యావసరసరుకులు, పండ్లు, గుడ్లు పంపిణీ చేసిన ఏజెన్సీలకు నెలకు దాదాపు 7 నుండి 8 లక్షల వరకు గత ప్రభుత్వంలో బకాయిలు వుండడంతో ఏజెన్సీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దాదాపు 7 నెలల బిల్లులు చెల్లించాల్సి వున్నట్లు సమాచారం. ఇప్పటికైనా కొత్త ప్రభుత్వంలో ఉన్న పాలకులు బాలికల గురుకుల పాఠశాలలో వున్న ఇబ్బందులను గుర్తించి పెండింగ్ బకాయిలను అందచేసి సమస్యలు పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. దీనిపై గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతిని వివరణ కోరగా గ్యాస్ సిలిండర్లను సంబంధిత ఏజెన్సీకి బకాయి బిల్లులు ఇవ్వకపోవడంతో నిలిపివేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సమాచారాన్ని ఉన్నతాధికారులకు కూడా తెలియచేసినట్లు వివరించారు.

## గొల్లమారనపల్లిలో తాగునీటి ఎద్దడికి పరిష్కారం

**అమరాపురం, జులై 11 ప్రభాతవార్త**



సమృద్ధిగా పడిన నీరు

మండలంలోని హేమావతి గ్రామ పంచాయతీకి చెందిన గొల్లమారనపల్లి గ్రామంలో తాగునీటి ఎద్దడి వున్నట్లు స్థానిక టిడిపి నాయకులు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి దృష్టికి తీసుకెళ్లారు. నీటి సమస్య తీవ్రంగా వుండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్న సందర్భంగా మాజీ ఎంఎల్‌సి, ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని గ్రామంలో బోర్ వేసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. దీనిపై స్పందించిన గ్రామ కార్యదర్శి నరేష్‌బాబు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ ప్రత్యూషలు గురువారం బోరు వేయించగా సమృద్ధిగా నీరు పడడంతో ఎమ్మెల్యే, మాజీ ఎంఎల్‌సికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గొల్లమారనపల్లి రామచంద్రప్ప, ఆర్‌డబ్ల్యుఎస్ రఘు, క్లస్టర్ ఇన్‌చార్జ్ కృష్ణమూర్తి, యూనిట్ ఇన్‌చార్జ్ గౌడరంగప్ప, మాజీ మెంబర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సదరం క్యాంపు సైట్లను నిరంతరాయంగా కొనసాగించండి

**- సైట్ ఓపెన్ అయి నాలుగైదు రోజులకే స్లాట్ బుకింగ్ కంప్లీట్**

**- సర్టిఫికెట్లు అందక దివ్యాంగుల పాట్లు**

**అగళి, జులై 11 ప్రభాతవార్త**

ప్రభుత్వం వివిధ రకాల అంగవైకల్యుల కోసం సదరన్ క్యాంపులను ఏర్పాటు చేసి సచివాలయాల్లో స్లాట్లను బుక్ చేస్తున్నారు. కళ్లు సరిగా కనపడనివారు, కాల్లు చేతులు పని చేయనివారు అంగవైకల్యం సర్టిఫికెట్లు పొందాలంటే సచివాలయాల్లో స్లాట్లు బుక్ చేసి అనంతరం సదరం సర్టిఫికెట్ల కోసం వారు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం లాంటి ఆసుపత్రులకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకుని అంగవైకల్యం సర్టిఫికెట్లను తీసుకొస్తే వారు పెన్షన్లకు అర్హులు అవుతారు. అది కూడా వికలత్వం 40 శాతం పైన ఉంటనే పెన్షన్లకు అర్హులు, సదరం క్యాంపులను విడుదల చేస్తుంది. నియోజకవర్గానికి 40-50 స్లాట్లను ఏర్పాటు చేస్తే మూడు నాలుగు రోజుల్లోనే అవి పూర్తి అవుతాయి. మిగతా అంగవైకల్యులకు సదరం క్యాంపు తేది పూర్తి అయిందని మీ స్లాట్లను బుక్ చేసుకోలేమని చెప్పడంతో అంగవైకల్యులు నిరాశతో వెనుతిరుగుతున్నారు. సత్యసాయి జిల్లాలో హిందూపురం ఆసుపత్రికి అనంతపురం ఆసుపత్రికి స్లాట్లు బుక్ అయితే వైద్య పరీక్షలు చేయించుకోవడానికి అనుకూలంగా ఉ ంటుంది. కానీ ఇక్కడ అంగవైకల్యులకు విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, ఇలాంటి దూర ప్రాంతాలకు అవకాశం వస్తే వారు సదరం సర్టిఫికెట్లను పొందలేరు. కావున సంబంధిత ఉన్నతాధికారులు చొరవ తీసుకుని సదరం సర్టిఫికెట్లు పొందడానికి నిరంతరాయంగా అవకాశం కల్పిస్తే.. అలాంటి వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ దిశగా ఉన్నతాధికారులు ప్రభుత్వం ఆలోచించి చర్యలు తీసుకోవాలని మండలంలోని దివ్యాంగులు కోరుతున్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన సేవలు అందించండి

**- ఆరోగ్యశాఖమంత్రిని కోరిన రమేష్‌రెడ్డి**



మంత్రి సత్యకుమార్‌యాదవ్‌తో రమేష్‌రెడ్డి

**హిందూపురం టౌన్, జులై 11 ప్రభాతవార్త**

హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి గురువారం రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కోరారు. ఈ మేరకు పుట్టపర్తిలో మంత్రిని కలిసి హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో నెలకొన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించి మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయం ఆవరణలో మొక్కలు నాటిన భక్తులు



ఆలయం ఆవరణలో మొక్కలు నాటుతున్న దృశ్యం

**హిందూపురం టౌన్, జులై 11 ప్రభాతవార్త**

హిందూపురం పట్టణంలోని దండురోడ్డులో వెలసిన 27 అడుగుల ఏకశిలా శ్రీఆంజనేయస్వామి ఆలయం ఆవరణలో గురువారం భక్తులు మొక్కలు నాటారు. ఆలయం ఆవరణలో మొక్కలు నాటేందుకు హిందూపురం మున్సిపాలిటీ ముదిరెడ్డిపల్లికి చెందిన రామకృష్ణ లక్ష రూపాయలు, గోపాల్ 15 వేల రూపాయల విలువ గల మొక్కలను తెప్పించి నాటించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు డిసి రఘు, వెంకటేష్, అశ్వర్థరెడ్డి, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమంగా స్టాక్ ఉంచితే కఠిన చర్యలు



ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

**తాడిమర్రి, జులై 11 ప్రభాతవార్త**

అధిక లాభార్జనకోసం ఎరువులను అక్రమంగా నిల్వ ఉంచి డిమాండ్ వచ్చే దాకా ఎరువులను విక్రయించకుండా ఉంచితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వ్యవసాయ సహాయ సంచాలకులు సత్యనారాయణ పేర్కొన్నారు. కదిరి నుంచి ఎరువుల దుకాణాలను తనిఖీ చేయడానికి ఆయన రావడం జరిగింది. వ్యవసాయ అధికారి రమాదేవితో కలిసి తాడిమర్రిలోని ఫెర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. శ్రీశ్రీనివాస ఫెర్టిలైజర్స్, ఎస్‌వి ట్రేడర్స్ తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన యజమానులతో మాట్లాడుతూ.. స్టాక్ రిజిస్ట్రార్, బిల్ బుక్కులను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉండాలని తెలిపారు. ఎరువులు, పురుగు మందులను కలిపి అమ్మరాదని తెలిపారు. ఈపోస్ మిషన్ ద్వారా రైతుల వేలిముద్రలు తీసుకోవాలని సూచించారు. స్టాక్ బోర్డును రైతులకు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టండి



సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ పద్మావతి

**గుడిబండ, జులై 11 ప్రభాతవార్త**

గుడిబండ మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్డిటి టీం లీడర్ ఆదినారాయణ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశీల్దారు ప్రతాప్‌రెడ్డి, సిడిపిఓ పద్మావతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రతీ ఒక్కరూ తమవంతు కృషి చేయాలని, బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేయడం ఉత్తమమని అలాకాకుండా బాల్య వివాహాలు నిర్వహిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తదనంతరం ఆర్డిటి టీం లీడర్ ఆదినారాయణ మాట్లాడుతూ.. సమాజంలో బాలల పట్ల వివక్షత తీవ్ర రూపం దాల్సిందని బాల్య వివాహాలు, లైంగిక వేదింపులు ఎక్కువ అవుతున్నాయని, బాలలను వారికున్న హక్కులను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కమలమ్మ, ప్రధానోపాధ్యాయులు పాండురంగప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం



జెండాను ఎగరేస్తున్న ఎంప్లాయిస్ యూనియన్ నేతలు

**ధర్మవరం రూరల్, జులై 11 ప్రభాతవార్త**

పట్టణంలోని ధర్మవరం ఆర్టిసి డిపో కార్యాలయం ఆవరణలో 73వ ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు డిపో కార్యదర్శి ముస్తఫా అధ్యక్షతన ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం డిపో సీనియర్ నాయకులు టీఐ-3కె శ్రీరాములు, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు కెబి.నాగార్జునరెడ్డి హాజరై కేక్ కట్ చేసి ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. యూనియన్ గొప్పతనాన్ని చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో రీజినల్ సహకార దర్శి బి.నర్సింహులు, రీజనల్ నాయకులు ఆదినారాయణ, దూలప్ప, గ్యారేజీ కార్యదర్శి మల్లికార్జున, టిఐ-3 పెద్దక్క, ఏడిసి నరసింహులు, సిస్టం సూపర్‌వైజర్ సుధాకర్‌తోపాటు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన సర్వసభ్య సమావేశం



సర్వ సభ్య సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు

**చెన్నేకొత్తపల్లి, జులై 11 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన, చెన్నేకొత్తపల్లి మండల అభివృద్ధి కార్యాలయంలోని సమావేశ భవనంలో గురువారం, సర్వసభ్య సమావేశం, ఎంపిపి మజ్జిగ అంజలి అధ్యక్షతన, ఈ సమావేశం ప్రశాంతంగా ముగిసింది. ఈ సమావేశానికి జడ్పిటిసి మైలారపు గోవిందరెడ్డి, పలువురు అధికారులు, సర్పంచులు ఎంపిటిసిలు హాజరైనారు. ఈ సందర్భంగా, వివిధ శాఖలకు చెందిన అధికారులు ప్రగతి నివేదికను, ఈ సమాశంలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా, వ్యవసాయ అధికారి, ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రస్తుతం వేరుశనగ పంట సమయం ఈనెల 30వ తారీఖు వరకు, రైతులు వేరుశనగ, విత్తనాలు, వేసుకోవచ్చని, అయితే ఇంతవరకు, వర్షం, సక్రమంగా పడక పోవడంతో రైతులు వర్షం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. రైతులు సాగు చేసిన పంటలకు చీడ పీడలు శోకకుండా ముందు జాగ్రత్తగా వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి తగ్గ మందులను స్ప్రేచేసుకోవాల్సి ఉందన్నారు. వైద్యాధికారి మాట్లాడుతూ.. గ్రామాలలో డయేరియా వంటి సీజనల్ వ్యాధులు సోకుతున్నాయని ముందు జాగ్రత్తగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమల నుంచి రక్షణ కోసం దోమతెరలు వాడాలని సూచించారు. సర్పంచులు, ఎంపిటిసిలు మాట్లాడుతూ.. తాము చేసిన పనులకు సంబంధించిన బిల్లులను సకాలంలో చెల్లించాలని వారు అధికారులను కోరారు. నాగ సముద్రం సర్పంచు మాట్లాడుతూ.. నాకు సముద్రం గ్రామంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కొరకు, వాటర్ ప్లాంట్ ఏర్పాటు, చేస్తామని, ఆ వాటర్ ప్లాంట్‌కు ఖర్చు చేసిన మొత్తంలో నుంచి మరి కొంత డబ్బు రావాల్సిఉందని, ఆ బిల్స్ వచ్చేటట్టు చూడాలని, ఆ వాటర్ ప్లాంట్ నిర్వాహం, తమ కాళ పరిమితి వరుకు నిర్వహిస్తామని అధికారులకు నాగ సముద్రం సర్పంచు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు అమిత్ బాషా ఎంపిడిఓ మోహన్‌కుమార్, ఈఓఆర్‌డి అశోక్‌నాయక్ పలు శాఖల అధికారులు, ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సర్వ సభ్యసమావేశంలో, ఏమైనా ఘర్షణలు జరుగుతాయేమోనని భావించి పోలీసులు ముందుగా జాగ్రత్త చర్యగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రశాంతంగా సమావేశం ముగిసింది.

## రైతు బజార్‌ను ప్రారంభించిన మంత్రి

**ధర్మవరం రూరల్, జులై 11 ప్రభాతవార్త**



రైతు బజారును ప్రారంభిస్తున్న దృశ్యం

సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో రైతు బజార్‌ను మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తామని ఇచ్చిన మాటప్రకారం సామాజిక భద్రత పెన్షన్‌ని పెంచి, రైతు బజార్ ద్వారా నిత్యవసర సరుకులు, బియ్యం, కందిపప్పు లాంటివి కూడా ధరలు తగ్గించి రైతు బజార్‌లో అమ్మాలనినిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి, సిఎస్‌డిటి లక్ష్మిదేవి పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వీల్ చైర్‌లు బహుకరణ

**రామగిరి, జులై 11 ప్రభాతవార్త**




వీల్ చైర్‌లు అందజేస్తున్న టిడిపి నాయకులు

మండలకేంద్రమైన రామగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు రెండు వీల్ చైర్‌లను గురువారం బహుకరించారు. టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెలే ్య పరిటాల సునీత సూచనల మేరకు రెండు వీల్ చైర్‌లను ఆరోగ్య కేంద్రానికి అందించి సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. డాక్టర్ ప్రతాప్‌కు వీటిని అందజేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్.ఆంజినేయులు, గుర్రం శీన, అక్కులప్ప, సురేష్, వెంకటేష్, విశ్వనాథ్, క్రాంతి, మల్లేష్, బేల్దారి వెంకటరాముడు, ఫార్మాసిస్టు ఆంజినేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న బిసి సెల్ జిల్లా అధ్యక్షులు రంగయ్య

**రామగిరి, జులై 11 ప్రభాతవార్త**

మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు విద్యా సామాగ్రిని గురువారం పంపిణీ చేశారు. కుంటిమద్దిలో బిసి సెల్ జిల్లా అధ్యక్షులు టి.మద్ది రంగయ్య చేతులు మీదుగా పుస్తకాలు పంపిణీ చేపట్టారు. అదే విధంగా మాదాపురం, పెనుబోలు,కొత్తగాదికుంట, పిఆర్ కొట్టాలు తదితర గ్రామాలలో కూడా ఈ పుస్తకాల పంపిణీ చేపట్టారు. కుంటిమద్ది పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని కూడా పరిశీలించి భోజనం చేసి నాణ్యమైన భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో మండల ప్రధాన కార్యదర్శి మారుతీ ప్రసాద్, జయచంద్రనాయుడు, పోతన్న, మాధవరెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిసిజి వ్యాక్సినేషన్‌క్యాంపు ఆకస్మిక తనిఖీ

**చెన్నేకొత్తపల్లి, జులై 11 ప్రభాతవార్త**



వ్యాక్సినేషన్ క్యాంపును పరిశీలిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని కొనుమక్కల-2 సచివాలయం పరిధిలో ఆమిదాలకు గ్రామములో గురువారం బిసిజి వాక్సినేషన్ క్యాంపును ఎన్ఎస్ గేట్ వైద్యాధికారి రవి నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలోని షుగర్, బిపి, ఉన్న వృద్ధ మహిళలు పురుషులకు 60 ఏళ్ల పైబడిన వ్యక్తులకు బిసిజి సూదులు వేయడం జరిగింది. డాక్టర్ రవికుమార్ వ్యాక్సినేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా, డాక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ 60 సంవత్సరాలు పైబడిన వృద్ధుల్లో ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించుకోవాలని ప్రజలకు ఆరోగ్య సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి నాయక్‌తోపాటు ఎంపిఎల్‌హెచ్‌పిసాయి లీల, ఎంపిహెచ్ఏ శ్రీనివాసులు, ఏయన్ఎం సుభాషిని, కార్యకర్త, భారతి పాల్గొన్నారు.

# ఉన్నదే 11 పోస్టులు...అందులోనూ ఐదు పోస్టులు ఖాళీ...!

## తీవ్ర పని ఒత్తిడితో సతమతం అవుతున్న ఉద్యోగులు - ఇదీ ఫుడ్ సేఫ్టీ జిల్లా కార్యాలయాల్లోని ఉద్యోగులు పరిస్థితి తెలిసినా పట్టించుకోని ఆ శాఖ ఉన్నతాధికారులు

అనంతపురం న్యూటౌన్, జూలై 11 ప్రభాతవార్త

కల్తీ ఆహారాన్ని అరికట్టడంలో ఆ శాఖది కీలక పాత్ర. అలాంటి శాఖలోని ఉమ్మడి జిల్లా కార్యాలయాల్లోని 11 పోస్టులలో ఐదు పోస్టులు ఖాళీగా ఉండటం గమనార్హం. దీంతో ఉన్న ఉద్యోగులపై తీవ్ర పనిభారం పెరగడంతో నిత్యం సతమతం అవుతున్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలో రెండో రోడ్డులో పార్క్ పక్కన జిల్లా ఆహార భద్రత అధికారి కార్యాలయం వుంది. అక్కడ ఉమ్మడి జిల్లా అధికారి (అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్) ఒకటి, రెండు ఫుడ్ సెఫ్టీ ఆఫీసర్ పోస్టులు, ఒక సూపరింటెండెంట్, రెండు అటెండెర్ పోస్టులు మొత్తం ఆరు మంజూరయ్యాయి. ఇందులో ఒక ఫుడ్ సెఫ్టీ ఆఫీసర్, ఒక సూపరింటెండెంట్, రెండు అటెండెర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే శ్రీ సత్యసాయి జిల్లాలో రెండు ఫుడ్ సెఫ్టీ ఆఫీసర్ పోస్టులు, ఒక జూనియర్ అసిసెంట్, రెండు అటెండర్ మొత్తం 5 పోస్టులు మంజూరయ్యాయి. ఇందులో ఒక ఫుడ్ సెఫ్టీ ఆఫీసర్, రెండు అటెండెర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలా ఉమ్మడి జిల్లాలో 11 పోస్టులలో ఐదు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో ఉన్న ఉద్యోగులపై తీవ్ర పనిభారం పెరిగింది. అయినా కూడా అధికారులు-ఉద్యోగులు కల్తీ ఆహారంపై నిరంతరం తనిఖీలు చేస్తూ...ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాన్ని నేరవేర్చి రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాను నాలుగో స్థానంలోకి తీసుకువచ్చి, ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు పొందుతున్నారు. జిల్లా విస్తరణ పెరుగుతూనే వుంది. కానీ ప్రభుత్వం ఉద్యోగుల సంఖ్యను పెంచకపోగా...ఉన్న ఖాళీలను కూడా భర్తీ చేయకపోవడంతో ప్రస్తుతం పనిచేస్తున్న అధికారులు-ఉద్యోగులు తమ బాధను భయటకు చెప్పుకోలేదో లోలోపలే కృంగిపోతున్నారు. ఖాళీ పోస్టులను భర్తీ చేసి పని ఒత్తిడి తగ్గించాలని గత ప్రభుత్వానికి జిల్లా అధికారులు పలు మార్లు ప్రతి పాదనలు పంపించినప్పటికీ ఏమాత్రం పట్టించుకోలేదని తెలిసింది. ఈ పరి స్థితి ఒక్క ఉమ్మడి అనంత పురం జిల్లాలోనే కాదు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఉమ్మడి జిల్లాల్లో ఇదే పరిస్థితి నెలకొం ది. దీనిపై రాష్ట్రంలో కొత్తగా అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వం స్పందించి వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేసి తమకు పని ఒత్తిడి తగ్గిస్తుందని ఆ శాఖలోని ఉద్యోగులు ఆశలో ఉన్నా రు. అయితే దీనిపై ప్రభుత్వం సందిస్తుందా?లేదా? అన్నది వేచి చూడా ల్సిందే.



అనంతపురం జిల్లా ఆహార భద్రత అధికారి కార్యాలయం

**ఐదు పోస్టులు ఖాళీగా ఉన్న మాట వాస్తవమేః అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఎస్.కళ్యాణ్ చక్రవర్తి**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 11 మంజూరు పోస్టుల్లో ఐదు పోస్టులు ఖాళీగా ఉన్న మాట వాస్తవమే. ఖాళీలను భర్తీ చేయాలని పలు మార్లు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించడం జరిగింది. త్వరలోనే ఖాళీలను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటాము.

# జులై 18, 19 తేదీన గ్రామ సచివాలయంలో నిరసనలు

## - రైతు సంఘం కౌలు వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపు

అనంతపురం, జులై 11 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలోని రైతు సంఘం జిల్లా కార్యాలయం గణేనాయక్ భవన్‌లో మంగళవారంనిర్వహించిన విలేకరుల సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.బాలరంగయ్య ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడారు. 2023 ఖరీఫ్ రబీలో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. సకాలంలో వర్షాలు రాకవల్ల సాగుచేసిన వేరుశనగ పప్పు శనగ మిరప పత్తి ఆముదం జొన్న కొర్ర మొక్క జొన్న సజ్జ పొద్దు తిరుగుడు మినుములు, పెసలు అలసందలు సోయాబీన్స్ ఉలవలు తల్ల కుసాలు, ఇతర పంటలకు పూర్తిగా నష్టం జరిగిందన్నారు. ఆయ కట్టు కింద సాగు చేసిన మిరప పంటకు చివర్లో నీరు అందగా తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. 2023 ఖరీఫ్‌లో 28 మండలాలను రబిలో 14 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిన కరువు నివారణకు ప్రత్యేకంగా నిధులు కేటాయించలే దన్నారు. తక్షణం ప్రత్యేక నిధులు కేటాయించి ప్రభు త్వం ప్రకటించిన పెట్టు బడి సాయం వెంటనే రైతుల ఖాతాల్లోకి జమా చేయాలని డిమాండ్ చేశారు. 2023 ఖ రీఫ్ రబిలో పంట సాగు చేసి నష్టపోయిన రైతులకు పంట భీమా ప్రకటించాలి, కౌలు రైతులకు గుర్తింపు కార్డు ఇచ్చి రుణాలు పంట నష్ట పరిహారం కౌలు రైతులకు ఇవ్వాలని, ఉపాధి హామీ కూలీ లకు 200 రోజులు పనులు కల్పించి 600 రూపాయలు వేతనం ఇవ్వాలని పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని జులై 18, 19 తేదీల్లోగ్రామ సచి వాలయం ముందు జరిగే నిరసన రైతులు కూలీలు కౌలు రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.




మాట్లాడుతున్న రైతు సంఘం కౌ లు వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు

# మార్కెట్‌లో సీఎంఎఫ్ ఫోన్ 1 ప్రో 2 బడ్స్ విడుదల

అనంతపురం, జులై 11 ప్రభాతవార్త బ్యూరో

సీఎంఎస్ ఫోన్ 1 భారతదేశం మొదటి మీడియా టెక్ డైమెన్సిట్ 73005జీ ప్రాసెసర్‌తో వేగవంతమైన, నమ్మకమైన సమర్ధవంతమన శక్తి కోసం శ్రేణిలో గొప్ప సామర్థ్యాన్ని అందిస్తోంది. 5000 ఎంహెచ్ బ్యాటరీతో, యూజర్స్ సింగిల్ చార్జ్‌పై రెండు రోజుల వరకు ఆనందించ వచ్చు. 16జిబి ర్యామ్, శక్తివంతమైన కెమెరా వ్యవస్థలో కచ్చితమైన బొకేహ ప్రభావాలు కోసం ప్రత్యేకమైన పోర్ట్ రైట్ సెన్సర్ సోనీ 50 ఎంపి రియల్ కెమెరా 16 ఎంపి ఫ్రంట్ కెమెరాతోపాటు సీఎంఎఫ్ వాచ్ ప్రో 2 మార్చుదగిన డికెల్ డిజైన్‌లో విలక్షణమైన స్టైలిష్ స్మార్ట్ వాచ్ 32 అమోలెడ్ అత్యధిక రెల్యూషన్‌ను ఎల్లప్పుడూ ప్రదర్శిస్తుం ది. 100కిపైగా వాన్ పేసెస్‌ను కోరుకున్న ఆప్షన్స్‌లో లభిస్తుం ది. ఇరవై నాలుగు గంటల ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తుంది. బ్లూటూత్‌కాల్స్, 11 రోజుల వరకు బ్యాటరీ పని చేయడం గమనార్హం. సీఎంఎఫ్ బడ్స్ ప్రో2 సీఎం ఎఫ్ బడ్స్ ప్రో2 ద్యూ యల్ డ్రైవర్స్ ఎల్ డాక్ టెజీ హెడ్ ఆడియో వైర్ లెస్ దృవీకరణ, 50 డిబి స్మార్ట్ సిఎన్‌సి, కస్టమైజబుల్ స్మార్ట్ డయల్‌తో మెరుగైన ఆడియో అనుభవం కోసం డిజైన్ చేయబడింది.




మార్కెట్‌లో సీఎంఎఫ్ ఫోన్ 1 ప్రో 2 బడ్స్ ఇమేజ్

# సార్.. మీరు బదిలీ కావద్దండి సార్..

## - ఇక్కడే ఉండండి సార్ - హాస్టల్ తనికీకి వచ్చిన జేడిని కోరిన విద్యార్థినులు

అనంతపురం న్యూటౌన్, జులై 11 ప్రభాతవార్త

సాంఘీక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎస్.మధుసూధన్‌రావు గురువా రం సాయంత్రం నగరంలోని గిల్డాఫ్ సర్వీస్ స్కూల్ పక్కన ఉన్న ఎస్సీ ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్ హాస్టల్స్‌ను తనిఖీ చేశారు. ఆ తర్వాత సాయినగర్‌లో ఉన్న ఎస్సీ గర్ల్స్ ప్రీ మెట్రిక్ హాస్టల్‌ను తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థులందరూ బాగా చదువు కోవాలని జెడి చెబుతుండగా.. సార్ మీరు బదిలీ కావద్దండి సార్, ఇక్కడే ఉండండి సార్ అని విద్యార్థినులు జెడిని ఆప్యాయంగా అడగడం జరిగింది. పదో తరగతి విద్యార్థులందరూ ఇప్పటి నుంచే బాగా చదువుకో వాలని తర్వాత నేను వస్తానని జెడి చెప్పి వెళ్లిపోవడం జరిగింది.





సార్ మీరు ఇక్కడే ఉండాలని జేడి మధుసూధన్ రావును అడుగుతున్న విద్యార్థినులు

# ఐఐఐటికి ఎంపికైన విద్యార్థినీలు

శింగనమల, జులై 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన ఇద్దరు విద్యార్థినీలు ఐఐఐటికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ తెలిపారు. గురువారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ టి.సుదీక్ష రెడ్డి నూజివీడు ఐఐఐటికి, కె.అంజుం ఇడుపుల పాయ ఐఐఐటికి ఎంపికైనట్లు తెలిపారు. వారి ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



టి.సుదీక్షరెడ్డి



కె.అంజుం

# అనంత బాలికల కబడ్డీ జట్టు అత్యుత్తమ ప్రతిభ

అనంతపురం న్యూటౌన్, జులై 11 ప్రభాతవార్త


కేంద్రీయ విద్యాలయ సంఘటన్ వార్షికంగా నిర్వహించే క్రీడల్లో భాగంగా కేంద్రీయ విద్యాలయ గుంటూరులో హైదరాబాద్ రీజనల్ కబడ్డీ పోటీలు జరిగాయి. అందులో భాగంగా అండర్-17 బాలికల కబడ్డీ పోటీలలో పియం.శ్రీకేంద్రీయ విద్యాయల ఎస్‌కె యూనివర్సిటీ అనంతపురం బాలికల కబడ్డీ జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి బంగారు పథకాన్ని కైవసం చేసుకొంది. ఈ పోటీలలో నాలుగు సార్లు వరుస విజేతలైన కెవి.గచ్చిబౌలిని ఫైనల్స్‌లో ఓడించి బంగారు పథకం సాధించడం నిజంగా గర్వకారణమని కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఎన్.ఖరీఖాన్ పేర్కొన్నారు. ఈ పోటీల్లో అత్యుత్తమప్రతిభ కనబర్చిన నలుగురు విద్యార్థులు భూమహేశ్వరి, లిఖిత, మహిమ జ్యోతి, చిన్మయి, జాతీయ జట్టుకు ఎంపిక చేయడం జరిగింది. వీరు ఢిల్లీలో జరిగే జాతీయ కబడ్డీ పోటీల్లో హదైరాబాద్‌రీజినల్‌కు ప్రాతినిధ్యం వహించనున్నారు.



బంగారు పతకాన్ని చూపుతున్న క్రీడాకారులు

# జనాభా నియంత్రించి దేశ ప్రగతికి సహకరిద్దాం

## - తరిమెల వైద్యాధికారి శంకర్‌నాయక్



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

శింగనమల, జులై 11 ప్రభాతవార్త

జనాభాను నియంత్రించి దేశ ప్రగతికి, అభివృద్ధికి సహకరిద్దామని తరిమెల వైద్యాధికారి శంకర్‌నాయక్ పేర్కొన్నారు. గురువారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో తరిమెల పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ శంకర్‌నాయక్, ఎంపిడిఓ బివి రమణ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించి అనంతరం ఆర్టిసి బస్టాండ్ వద్ద మానవ హారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు జనాభా పెరుగుదల వల్ల జరిగే నష్టాలు, వచ్చే కష్టాలు తెలియజేస్తూ చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అన్నారు. బాల్య వివాహాలు వద్దని, దంపతులకు కుటుంబ నియ ంత్రణ పద్దతుల గురించి వివరించారు. డెంగ్యూ మాసోత్సవం సందర్భంగా ర్యాలీపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ గంగా ధర్, సూపర్‌వైజర్ అశ్వర్థనారాయణ, ప్రధానోపాధ్యా యురాలు సుజాతమ్మ, ఆరోగ్య కార్యకర్తలు నాగరాజు, శైలజా, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికను కిరాతకంగా హత్య చేసిన నింధితులను శిక్షించాలి

అనంతపురం న్యూటౌన్, జులై 11 ప్రభాతవార్త

మహిళల మాన ప్రాణాలకు రక్షణ కరువైందనిపాలన ఎవరి దైనా వీటిని అరికట్టలేక పోతున్నారని ఎస్సి, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి మండ ిపడ్డారు. గురువారం నగరంలోని భారతీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు నంద్యాల జిల్లా ముచ్చు మర్రిగ్రామంలో మైనర్ బాలిక వాల్మీకి స్రవంతి కిరాతక హత్యను ఖండిస్తూ జేఏసి ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలగించి నిరసన తెలిపారు. ఈ సందర్భ ంగా సాకే హరి మాట్లాడుతూ.. మానవత్వం మం గలిసేలా మైనర్ బాలికపై అత్యంత కిరాతకంగా అత్యాచారం చేసి దారుణంగా హత్య చేసిన నింధితు లను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫైట్‌ఫర్ రైట్స్ కెపి రాజు, సామాజిక వేదిక ఆదినారాయణ, బిసి మైనార్టీ నాయకులు ఈశ్వ రయ్య, ధనుంజయ్య, ఆశిఖ్, నాగేంద్ర, మురళీ, నారాయణస్వామి, గోపాల్, ఓబులేసు, వివిధ కుల ప్రజా మహిళ సంఘాల నాయకులు శాంత మ్మ, మారెక్క, పద్మావతి, రమాదేవి తదితరులు పాల్గొనారు.



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

# శ్రీషిర్డిసాయి మోక్షిత్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఎల్లో డే

అనంతపురం న్యూటౌన్, జులై 11 ప్రభాతవార్త

శ్రీ షిర్డిసాయి మోక్షిత్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఎల్లోడే సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. చిన్న ప్లిలలతోపాటు పాఠశాల బొమ్మలు వేయడం పిల్లలు వారి తల్లి దండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటికార్యక్రమాల వల్ల పిల్లలు చురుగ్గా చదవడం పిల్లల క్రమం తప్పకుండా బడికి రావడం జరుగుతుంది. ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు నిర్వహించడంలో ముందు ఉంటామని ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డి తెలిపారు.




శ్రీషిర్డిసాయి మోక్షిత్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఎల్లో డే

# ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని కలిసిన తరమెల వైద్య సిబ్బంది

శింగనమల, జులై 11 ప్రభాతవార్త

తరిమెల వైద్య సిబ్బంది గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని మర్యాద పూర్వకంగాకలిసి పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా వ్యాధులు ప్రబలకుండా తాము తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాటా డుతూ.. ప్రజలకు ఇబ్బంది లేకుండా వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తరిమెల పిహెచ్‌సివైద్యులు శంకర్ నాయక్, సిహెచ్‌ఓ గంగాధర్, సూపర్‌వైజర్ అశ్వర్థ నారాయణ, ఆరోగ్య కార్యకర్తలు నాగరాజు, శైలజ, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు బొకేను అందజేస్తున్న దృశ్యం

# నారా లోకేష్‌ను కలిసిన యువనేత ఉమర్

అనంతపురం కల్చరల్, జులై 11 ప్రభాతవార్త

రాష్ట్ర విద్యా, ఐటి శాఖ మంత్రి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను టిడిపి యువనేత, చమన్‌సాబ్ తనయుడు ఉమర్ గురువారం తాడ ేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నారాలోకేస్ పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నారా లోకేష్ ఉమర్‌ను ఆలింగనం చేసుకున్నారను. ఇదిలా ఉండగా,తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం యువగళంలో నారా లోకేష్‌కు ఇచ్చిన మాట కోసం శక్తి వంచన లేకుండా సార్వత్రిక ఎన్నికల్లో దాదాపు 22 నియోజక్వర్గాల్లో పర్యటించి చమన్ అభిమానుల్లోనూ, పార్టీ కేడర్‌లోనూ ఉత్సాహపరుస్తూ, ఎన్డీయే కూటమి అభ్యర్థుల గెలుపులో ఉమర్ కీల పాత్ర పోషించారు.



నారాలోకేష్‌తో యువనేత ఉమర్

# ఓపెన్ డ్రైనేజీలో పూడికతీతపనులు

తాడిపత్రిఅర్బన్, జూలై 11 ప్రభాతవార్త

పట్టణంలోని 30వవార్డు భగత్ సింగ్‌నగర్‌లో మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు పారిశుద్ధ్య కార్మికులు ఓపెన్ డ్రైనేజీలో పూడికతీత పనులు చేపట్టారు. ఆయా పనులను వార్డు కౌన్సి లర్ కొత్త పల్లి మల్లికార్జున దగ్గరుండి పర్యవేక్షిస్తు న్నారు. అలాగే వార్డులో బోర్‌వెల్ మోటర్ చెడిపో యి నీటి సమస్య తలె త్తడంతో మోటర్‌కు మరమ్మతు చేయించి సమస్యను పరిష్కరించారు.



పూడికతీత పనులను పరిశీలిస్తున్న కౌన్సిలర్

# సిఏ ఫలితాల్లో నల్లమాడ విద్యార్థి ప్రతిభ

నల్లమాడ, జులై 11, ప్రభాతవార్త

నల్లమాడ గ్రామానికి చెందికృష్ణవేణి, వెంకటనారాయణ దంపతుల కుమారుడు హరీష్‌కుమార్ సిఏ ఫలితాల్లో ప్రతిభ చాటాడు. నల్లమాడలో ఓ చిన్న హోటల్ నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్న వారుతమ పిల్లలను ఉన్నతచదువులు చదివించాలన్న సంకల్పంతో ముందుకెళ్ళినట్లు తెలియజేశారు. హరీష్‌కుమార్ 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు నల్లమాడ జడ్పిఉన్నత పాఠశాలలో ఇంటర్ కొడిగనహళ్ళిలో పూర్తీ చేశాడని, ఇంటర్ పూర్తయిన క్రమంలో చార్టెడ్ అకౌంటెంట్ చేయాలన్న లక్ష్యంతో గుంటూరు మాస్టర్ మైండ్‌లో కొనసాగించామని, గత ఐదున్నర సంవత్సరాలుగా పూర్తీ చేసి ఈ రోజు విడుదలైన ఫలితాల్లో 52% మార్కులతో ఉత్తీర్ణుడైనట్లు తెలియజేశారు. దీంతో హరీష్‌కుమార్ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.



హరీష్‌కుమార్

# పాఠశాల విలీనం జీవో 117ను రద్దు చేయాలి

అనంతపురం న్యూటౌన్, జులై 11 ప్రభాతవార్త

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (యస్‌టియు) బుక్కరాయ సముద్రం మండంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను పర్యటించి సభ్యత్వ నమోదు కార్యక్ర మాన్ని నిర్వహించడమైంది. ఈ కార్యక్రమంలో ఎస్టిఐయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి. సూర్యుడు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చలపతి సీనియర్ నాయకులు రంగారెడ్డి, మండల ఉపాధ్యక్షులు మృత్యుంజయ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎస్టీయూ నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల విలీనానికి కారణమైనటువంటి జీవో నెంబర్ 117ను రద్దు చేసి విద్యార్థులకు పాఠశాలలు అందుబాటులో ఉండేలాగా వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్‌టియు నాయకులు

# డిగ్రీ అడ్మిషన్ల గడువు పొడిగింపు

తాడిపత్రిరూరల్, జూలై 11 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ ప్రథమ సంవత్సరం ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవడానికి ఈ నెల 20వతేదీ వరకు గడువు పొడిగించినట్లు తాడిపత్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఈ నెల 20వతేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే కళాశాలలను ఎంపిక చేసుకునేం దుకు ఈ నెల 23వతేదీ నుండి 26వతేదీ వరకు ఐచ్చికాలను నమోదు చేసు కోవచ్చన్నారు. ఈ నెల 31వతేదీన విద్యార్థులకు కళాశాలలో సీట్లు కేటా యించడం జరుగుతుందన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఏ- హిస్టరీ, బికాం- కంప్యూటర్ అప్లికేషన్, బిఎస్‌సి-మ్యాథమెటిక్స్, బొటని (వృక్షశాస్త్రం) కోర్సులు వున్నాయన్నారు. విద్యార్థులకు ఆన్‌లైన్‌లో తలెత్తే సమస్యలు, సందేహాలను నివృత్తి చేయడానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హెల్ప్‌లైన్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని ప్రిన్సిపాల్ తెలియచేశారు.



ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మి

# ఘనంగా వనమహోత్సవం

పుట్లూరు, జూలై 11 ప్రభాతవార్త

మండలంలోని మడుగుపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ సచివాలయం సమీపంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గురువారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా అటవీ శాఖ అధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా పాఠశాల ఆవరణలో విద్యార్థుల చేత మొక్కలు నాటించి వాటి వల్ల కలిగే ప్రయోజనాలు, చెట్లపై ఆధారపడి వున్న జీవరాశుల గురించి, వాతావరణం సమతుల్యం గురించి వారికి అర్థమ య్యే విధంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం, ఉపాధ్యాయులు, అటవీసిబ్బంది జి.వెంకటరమణ, ఎఎస్ గయా జుద్ధీన్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# అంగన్‌వాడి కేంద్రాల ఆవరణలో మొక్కల పెంపకం

యాడికి, జూలై 11 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా హరిత అనంత ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా గురువారం అంగన్‌వాడి కేంద్రాల ఆవరణలో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యలు కార్యక ర్తలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హరిత అనంత ప్లాంటేషన్ కార్యక్రమం కింద మొక్కలు నాటి వాటిని సంరక్షించి తద్వారా పలు ప్రయోజనాల గురించి ప్రతి ఒక్కరికి తెలియపరిచే విధానమే ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశ్యమని అంగన్‌వాడి కార్య కర్త మహాలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున మండల వ్యాప్త అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న అంగన్‌వాడి కార్యకర్తలు

# ప్రారంభమైన మొహరం వేడుకలు



పీర్లచావిడిలో కొలువైన పీర్ల స్వాములు


యాడికి, జూలై 11 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా మొహ రం (పీర్లపండుగ) అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమైనట్లు మొహరం కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మొహరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆదివారం చిన్న సరిగెత్తు, సోమవారం విడి దినం, మంగళవారం పెద్దసరి గె త్తు, బుధవారం జలధికి తరల నున్నట్లు వారు తెలిపారు. హిందూ, ముస్లి ంల మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే మొహరంనవేడుకల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ముజావర్లు తెలిపారు.

# సమిష్టి కృషితోనే జిల్లా అభివృద్ధి



పోలీస్ గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రులు





మాట్లాడుతున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజులు

( మొదటి పేజీ తరువాయి ) కోరారు. గత 5 యేళ్ళలో జలజీవన్ మిషన్ క్రింద 25% పనులు కూడా పూర్తీ చేయానలి, 700 బోర్లలో 400 బోర్లు ఎండిపోయి త్రాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్నామన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, పవిత్ర చిత్రావతి నది నందు పుట్టపర్తి డ్రైనేజీ నీరు కలసి కలుషితమౌతున్నాని, ప్రత్నామ్నాయ మార్గాలు చూపాలని డిమాండ్ చేశారు. పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే గత 5 యేళ్ళలో తన పొలానికి నీరు అందించుకునేందుకే తపన పడ్డారని,మిగిలిన వారి గొంతులు ఎండగట్టారని ఆ ప్రాజెక్టులో ఎందుకు అలాజరిగిందో ఆరాతీయాలని సూచించారు. కప్పలబండ వివిధ పారిశ్రామిక నగరాలు ఎప్పటిలోపు పూర్తీ చేస్తారన్నా విషయాలపై అధికారులతోచర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ, ప్రతి శాఖ హెచ్‌ఓడి తమ శాఖలపై మంచి అవగాహన కలిగి ఉండాలని, ఏఏ పథకాలు అమలౌతున్నాయి? తమ శాఖ తరఫున పథకాలకు ఎంత బడ్జెట్ అవసరమౌతుందన్న విషయాన్ని తెలియజేయాలని, క్షేత్ర స్థాయిలో అధికారులు సక్రమంగా పని చేయాలనిప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులపై అన్ని వివరాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలనిజిల్లా స్థాయిలో అధికారులతో సమావేశం నిర్వహించి అభివృద్ధిపనులపై సమీక్షిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

